
సాక్షి బాపట్ల

ఆదివారం । 5 । మే । 2024



వీనుల విందుగా శాస్త్రీయ సంగీత కచేరి

నగరంపాలెం: లక్ష్మీపురంలోని శ్రీత్యాగరాజ స్వామి కళావేదికపై శనివారం సాయంత్రం ఆయన జయంతి సందర్భంగా తాడేపల్లి లోకనాథశర్మ కచేరీ వీనుల విందుగా సాగింది



సాగర్ నీటిమట్టం

విజయపురి సౌత్: సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 504.90అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.

దుర్గమ్మ సేవలో కమిషనర్



ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): దుర్గమ్మను దేవదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ శనివారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు.

న్యూస్‌రీల్

ట్రావెల్స్ బస్సు బోల్తా

- తప్పిన పెను ప్రమాదం
- సురక్షితంగా బయటపడిన 35 మంది ప్రయాణికులు



అద్దంకి రూరల్: డ్రైవర్ నిద్ర మత్తుతో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి రోడ్డు సైడు మార్జిన్‌లో బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ప్రయాణికులంతాసురక్షితంగా బయటపడ్డారు. అద్దంకి మండలంలోని గోవాడ డొంక వద్ద శనివారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. హైద్రాబాద్ నుంచి చెన్నె వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు శుక్రవారం రాత్రి అక్కడ నుంచి 35 మంది ప్రయాణికుల్ని ఎక్కించుకుని చెన్నె వెళ్తోంది. మార్గంమధ్యంలోని మేదరమెట్ల–నార్కెట్‌పల్లి నామ్ రహదారిపైనున్న అద్దంకి మండలంలోని గోవాడ డొంక వద్దకు రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారడంతో బస్సు రోడ్డు సైడు మార్జిన్‌లోకి దూసుకుపోయి తిరగబడింది. లోపలున్న ప్రయాణికుల్ని స్థానికులు, హైవే పోలీసులు బస్సు అద్దాలు పగులగొట్టి బయటకు తీసుకొచ్చారు. ముగ్గురికి మాత్రమే స్వల్ప గాయాలయ్యాయి. ప్రయాణికుల్ని హైవే పోలీసులు వెనుక వస్తున్న బస్సులో ఎక్కించి వారి గమ్యాలకు తరలించారు.

పలు రైళ్లు రద్దు

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ మీదుగా వెళ్లే పలు రైళ్లను రద్దు చేయడం జరిగిందని డివిజన్ సీనియర్ డీసీఎం ప్రదీప్ కుమార్ శనివారం వెల్లడించారు. గుంటూరు–సికింద్రాబాద్(12705), సికింద్రాబాద్–గుంటూరు(12706), గుంటూరు – సికింద్రాబాద్(17201), సికింద్రాబాద్–గుంటూరు(17202) రైళ్లు ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు , ఈనెల 16వ తేదీ నుంచి 22వ తేదీ వరకు రద్దు చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్, ఆరోగ్య పరీక్షల శిబిరం

గుంటూరు మెడికల్: ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులకు ప్రత్యేక వైద్య పరీక్షలు, వ్యాక్సినేషన్ శిబిరాన్ని గుంటూరు జీజీహెచ్ శుశ్రుత హాలులో సోమవారం ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయ లక్ష్మి శనివారం తెలిపారు. ప్రత్యేక వైద్య శిబిరంలో మొత్తం 240 మంది హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికులకు ఓరల్ పోలియో, మెదడువాపు నివారణ, ఇన్‌ఫ్లూయంజ (ఫ్లూ) నివారణకు వ్యాక్సిన్లు వేసి, వైద్య పరీక్షలు చేస్తామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని హజ్‌యాత్రకు వెళ్లే యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

ప్రధాని పర్యటనకు భద్రత ఏర్పాట్లు పరిశీలన



గన్నవరం: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 8వ తేదీన విజయవాడ పర్యటన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు ముందస్తు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ అద్నాన్ నయిమ్ అజ్మీ నేతృత్వంలో అధికారుల బృందం విమానాశ్రయంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రధాన మంత్రి పర్యటనలో భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ప్రధాని కాన్వాయ్ కొనసాగే జిల్లా పరిధిలోని రోడ్డు మార్గాన్ని కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో గన్నవరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, చిన్నఆవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రిని సందర్శించారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వైద్య సదుపాయలను అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. డీఎస్పీ జయసూర్య, ఎయిర్‌పోర్ట్ భద్రతాధికారి వెంకటరత్నం, ట్రైనీ డీఎస్పీ శ్రీవేద తదితరులు పాల్గొన్నారు.

నిమ్మకాయల ధరలు

తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.3500, గరిష్ట ధర రూ.6000, మోడల్ ధర రూ.4800 వరకు పలికింది.

సుందర బడులు..

చక్కని చదువులు

విద్యా ధనం సర్వ ధన ప్రధానం అన్నారు పెద్దలు. మనిషి జీవితంలో అన్ని కోల్పోయినా చదువు మాత్రం వెంట ఉంటుంది. విద్య ప్రాముఖ్యతను గుర్తించిన సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆ రంగానికి పెద్దపీట వేశారు. అంపశయ్య మీదున్న ప్రభుత్వ విద్యకు పట్టం కట్టారు. ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించారు. కళా విహీనంగా, నిర్జీవంగా ఉన్న ప్రభుత్వ పాత శాలల్ని నాడు–నేడుతో సుందరంగా తీర్చిదిద్దారు. ఫేజ్–1లో నిర్దేశిత లక్ష్యాల్ని చేరుకున్నారు.





నాడు–నేడులో అభివృద్ధి చేసిన భర్తిపూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల

బాపట్ల టౌన్: వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత నాడు– నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. కార్పొరేటుకు దీటుగా వసతులు కల్పించారు. 'జగనన్న విద్యాకానుక' పేరుతో విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, బూట్లు అందించారు. పిల్లలు చదువులో రాణించాలంటే సంపూర్ణఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో 'జగనన్న గోరుముద్ద' పేరుతో పౌష్టికాహారం అందించారు. అది కూడా రోజుకో మెనూతోపాటు కోడిగుడ్లు, రాగిజావ, చిక్కీ అందజేస్తున్నారు. దీంతో పిల్లలు ఆడుతూ పాడుతూ విద్యనభ్యసిస్తూ సంతోషంగా ఉన్నారు. వీటితో పాటు నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లోని విద్యార్థులకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫర్నిచర్, గ్రీన్ చాక్ బోర్డులు, కిచెన్ షెడ్లు, ఇంగ్లిష్ ల్యాబ్, పెయింట్స్, బోర్ సౌకర్యం , మరుగుదొడ్లు తదితర పనులు చేయించారు. ఇప్పటికే ఫేజ్–1 ముగించిన అధికారులు తాజాగా ఫేజ్–2 పనుల్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 71 అంగన్‌వాడీ కేంద్రాలు, 541 పాఠశాలలు, 11 జూనియర్ కళాశాలల్లో పనులు జరుగుతున్నాయి. వీటికి గానూ రూ. 190.10 కోట్లు కేటాయించారు. ఇందులో ఇప్పటివరకు రూ. 70.43 కోట్లు విడుదల చేశారు. వీటితోపాటు ఫేజ్–2బీలో భాగంగా జిల్లాలో 563 అంగన్‌వాడీ కేంద్రాల్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వీటికి గానూ రూ. 7.40 కోట్లు మంజూరుచేశారు.

- ప్రగతి పథంలో ప్రభుత్వ పాఠశాలలు
- నాడు–నేడుతో మారిన రూపురేఖలు
- జిల్లావ్యాప్తంగా 1433 పాఠశాలల్లో అభివృద్ధి పనులు
- రూ. 200.89 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- ప్రభుత్వ పాఠశాలలపై ఆసక్తి చూపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- గడిచిన ఐదేళ్లలో గణనీయంగా పెరిగిన విద్యార్థుల హాజరు శాతం

పర్యవేక్షణకు ప్రత్యేక టీమ్‌లు

జిల్లాలో జరుగుతున్న నాడు– నేడు పనులపై పర్యవేక్షణకు సమగ్రశిక్ష కార్యాలయంలో ప్రత్యేక శాలల్లో పనులపై పర్యవేక్షణతో పాటు మెటీరియల్ సరఫరా తదితర అంశాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తూ నివేదికలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు ఇస్తున్నారు.

నాడు–నేడులో మంజూరైన నిధులు

నియోజక వర్గం	మొత్తం పాఠశాలలు	చేసిన పనులు	ఖర్చు చేసిన నిధులు
అద్దంకి	280	453	75.09 కోట్లు
బాపట్ల	210	237	45.08 కోట్లు
చీరాల	125	180	38.16 కోట్లు
పర్చూరు	263	371	53.70 కోట్లు
రేపల్లె	282	381	46.21 కోట్లు
వేమూరు	273	424	45.86 కోట్లు
మొత్తం	1433	2046	304.1 కోట్లు

రూపురేఖలు పూర్తిగా మారాయి



మా గ్రామంలో గతంలో శిథిలావస్థకు చేరిన పాత శాల మాత్రమే ఉండేది. ఎప్పుడు కూలిపోతుందో తెలియని విధంగా ఉండేది. పిల్లల్ని పంపించాలంటేనే భయమేసేది. జగనన్న సీఎం అయిన తర్వాత మా పాఠశాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. రూ. 30 లక్షలతో ఎలిమెంటరీ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారు. మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం కల్పించారు. రూ. 1.50 కోట్లతో హైస్కూల్‌లో మూడు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శ్లాబులు పూర్తి చేశారు.

– తాతా శివకుమార్, ముత్తాయపాలెం

నాణ్యతలో రాజీ లేకుండా ..



జిల్లాలో జరుగుతున్న నాడు–నేడు పనుల్ని నాణ్యతలో రాజీ పడకుండా నిర్వహిస్తున్నాం. మాతో పాటు పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీలు, ప్రధానోపాధ్యాయులు నిర్మాణ పనుల్ని పర్యవేక్షిస్తున్నారు. ఇంజినీరింగ్ అధికారులు కూడా నాణ్యతను పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం ఫేజ్–2 పనులు శరవేగంగా జరుగుతున్నాయి. జిల్లాలో ఫేజ్–2 క్రింద 190.10 కోట్లు మంజూరుచేయగా ఇప్పటివరకు 73.40 కోట్లు విడుదల చేశారు. పనులు వేగంగా కూడా జరుగుతున్నాయి.

– ఎం. వెంకట సుధాకర్, జిల్లా సర్వశిక్షా అభియాన్ అధికారి

కార్పొరేట్‌కు దీటుగా మార్చారు



మా గ్రామంలో పాఠశాలకు గతంలో పిల్లలను పంపించాలంటేనే భయమేసేది. పరిసరప్రాంతాలు కూడా అపరిశుభ్రంగా, చెత్తా, చెదారం నిల్వలు పేరుకుపోయి ఉండేవి. జగనన్న సీఎం అయిన తర్వాత నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా పూర్తిగా మార్చారు. కార్పొరేట్ పాఠశాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా బెంచీలు, తరగతి గదుల్లో ఫ్యాన్లు, లైట్లు, గ్రీన్ చాక్‌బోర్డులు ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రాంగణాలు ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు.

– పుట్టా శ్రీనివాసరెడ్డి, బేతపూడి

చంద్రబాబువి మోసపూరిత హామీలు

భట్టిప్రోలులో అశోక్‌బాబు సోదరుడు డాక్టర్ అమృతపాణి, ఎస్పీరెడ్డి ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ అమృతపాణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ రెడ్డి, నేతలు

భట్టిప్రోలు: రాష్ట్రంలో నవరత్న పథకాలతో నవ శకానికి నాంది పలికిన ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మద్దతు తెలిపి గెలిపించాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు సోదరుడు డాక్టర్ వరికూటి అమృతపాణి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మండల ఎన్నికల పరిశీలకులు కొండా శివప్రసాదరెడ్డి (ఎస్పీ రెడ్డి) కోరారు. భట్టిప్రోలులో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి శనివారం నిర్వహించిన ఇంటింటికీ ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో గ్రామాల్లోని ప్రజల జీవనస్థితిగతులు మెరుగు పడ్డాయని తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలు సంతోషంగా జీవిస్తుంటే చంద్రబాబు ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపీటీసీ సభ్యులు గద్దె సుశీల, కొతరపు పద్మావతి, వార్డు సభ్యులు అబ్దుల్ కరీమ్, పెరికల శ్యామ్, వైఎస్సార్ సీపీ నాయకులు, బండారు శ్రీనివాసరావు, కుందేటి రమేష్, మద్దుల గిరిధర్, దారా చెన్నయ్య, తలకొల యలమంద, తిరువీధుల వెంకటేశ్వర్లు, పీఎస్సార్ ప్రసాద్, బుల్లబ్బాయి, ఎం.ఎ. రహమాన్, ఎస్. మనోహర్, ఎం. వీరయ్య, అబ్దుల్లా బేగ్, కొలుసు శ్రీనివాసరావు, తిరువీధుల బాలాజీ, దాసరి గోపాలరావు, దయమ్మ పాల్గొన్నారు.



పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ శనివారం మండలంలోని చింతగుంపల, గొనసపూడి, సంతరావూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. చింతగుంపలలో పొలాల్లో పనులు చేస్తున్న కూలీలు సైతం ఉత్సాహంగా అభివాదాలు చేస్తుండటంతో ఆయన స్వయంగా కిందకు దిగి వారి దగ్గరకు వెళ్లి, ఆప్యాయంగా పలకరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

– పర్చూరు



వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే కోన రఘుపతి శనివారం రాత్రి బేతపూడి గ్రామంలో చేపట్టిన ఎన్నికల ప్రచారానికి ఊరు కదిలింది. మేమంతా కోన వెంటే అంటూ ప్రచారంలో గ్రామస్తులు పాల్గొన్నారు. తొలుత పూల వర్షంతో ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల ఆశలు నెరవేరాలంటే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అండదండలుగా ఉండాలని కోరారు.

– బాపట్ల

ప్రచార పర్వం



టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వంగులూరులో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు మళ్లీ అమలు కావాలంటే వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని ప్రజలను కోరారు.

– జే.పంగులూరు

దళితులంటే చంద్రబాబుకు చులకన

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్

చీరాల అర్బన్: చంద్రబాబుకు దళితులంటే చులకనని, అగౌరవించి దూరంగా పెట్టారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ విమర్శించారు. శనివారం చీరాల వచ్చిన ఆయన స్థానిక గోలి సదాశివరావు కల్యాణ మండపంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్షనేత చంద్రబాబుకు, సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి చాలా వ్యత్యాసం ఉందని తెలిపారు. మాల, మాదిగ సామాజికవర్గాల్ని సమానంగా చూశారని పేర్కొన్నారు. అట్టడగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందేలా గత ఐదేళ్ల ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన చేశారని తెలిపారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికీ ఆర్థికంగా లబ్ధి చూకూరిందని వివరించారు. రాజ్యాంగ ఫలాలు బడుగు, బలహీనవర్గాలకు అందాలన్నా, సామాన్యులు రాజకీయాల్లోకి రావాలంటే రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ మరోసారి అధికారంలోకి రావాలని స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తితో, జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు అనుగుణంగా రాష్ట్రంలో వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి సామాజిక న్యాయాన్ని పాటిస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్న ఆయన సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

సామాన్యుడికి అందలం

ఒక సామాన్యుడిని సైతం పార్లమెంట్‌లో ప్రధాని పక్కన కూర్చోబెట్టిన ఘనత వైఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. సామాన్య వ్యక్తి అయిన నందిగం సురేష్‌కు బాపట్ల ఎంపీ సీటు ఇచ్చి పార్లమెంట్‌కు పంపించారని ఇజ్రాయిల్ గుర్తు చేశారు. పేదలు బాగుపడాలని, వారే తన రెండు కళ్లుగా జగన్‌మోహన్‌రెడ్డి భావించారన్నారు. పేదవాడు పేదవాడిగా ఉండిపోవాలని, వారి అభివృద్ధిని చూసి ఓర్వలేక ఒంటరిగా పోటీచేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిపై కొన్ని శక్తులు కూటమిగా ఏర్పడ్డాయని విమర్శించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికలలో ఎంతమంది కూటమిగా ఏర్పడినా దళితులందరూ జగన్‌మోహన్‌రెడ్డి పక్షాన ఉన్నారని పేర్కొన్నారు. చీరాల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కుమారుడు కరణం వెంకటేష్, ఎంపీగా పోటీచేస్తున్న సామాన్యుడు నందిగం సురేష్‌ను గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. వారి గెలుపు కోసం తామంతా కృషి చేస్తామని, చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడం ఖాయమని స్పష్టం చేశారు. సమావేశంలో యలమర్తి మధు, ఎస్.సుధాకర్, ఉసురుపాటి బుజ్జి, టి.రాంబాబు, డి.ఈశ్వర్, శిఖా సురేష్, పి.అభిషేక్, బి.నాగభూషణం, టి.చినరాంబాబు, చెన్నయ్య పాల్గొన్నారు.

సీఎం సభను జయప్రదం చేయండి

ఎంపీ మోపిదేవి

చెరుకుపల్లి: రేపల్లె కృష్ణా టాకీస్ సెంటర్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు జరగనున్న సీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ మండల కార్యాలయంలో శనివారం నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన సీఎం జగన్ పర్యటన వివరాలు వెల్లడించారు. సోమవారం ఉదయం 9.30గంటలకు రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌పై హెలికాప్టర్ ల్యాండ్ అవుతుందని, అక్కడ నుంచి ప్రచార వాహనంపై సీఎం సభా ప్రాంగణానికి చేరుకుంటారని మోపిదేవి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మోపిదేవి కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్, ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, పార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండలరెడ్డి పాల్గొన్నారు.

వెంకటేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

దేవాంగుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే కరణం



అంబేడ్కర్ భవనం వద్ద ఎస్సీ నాయకులతో ఎమ్మెల్యే కరణం

వేటపాలెం: రానున్న ఎన్నికల్లో దేవాంగులంతా వెంకటేష్‌కు మద్దతు ఇచ్చి గెలిపించుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి కోరారు. పందిళ్లపల్లిలోని పంచాయతీ స్టేజ్ సెంటర్ వద్ద దేవాంగులతో శనివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో అన్ని వర్గాలకు మేలు చేకూర్చిన వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని తిరిగి సీఎంని చేయడానికి అందరూ కృషి చేయాలని చెప్పారు. చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం కింద ప్రతి ఏడాది రూ. 24 వేలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని గుర్తు చేశారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో పారదర్శకత పాలన సాగిందని, ఇంటి వద్దకే సంక్షేమాన్ని చేరువ చేశామని తెలిపారు. కూటమి నాయకులు ఇస్తున్న అమలు కాని హామీల్ని నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం యరాసు నీలకంఠేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆయన మద్దతు కోరారు. అనంతరం భద్రమ్మ గుడి, చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానాల్లో పూజలు చేశారు. అక్కడ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. వెంకటేష్‌కు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. అనంతరం ఎల్లమ్మ దేవస్థానం, శివాలయాల్లో పూజలు చేశారు. ఎస్సీ కాలనీని సందర్శించారు. అంబేడ్కర్ భవనం వద్ద ఎస్సీ నాయకులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, బండారు వెంకటేశ్వర్లు, కోనంకి కోటి నాగులు, గొరబత్తిని బ్రహ్మం, పృధ్వీ చంద్రమోహన్, రొండా భరత్‌రెడ్డి, అవుల అశోక్, హనుమంతరెడ్డి, సలగల సాల్మన్, మంకిన డేనియల్, చొప్పరపు డేవిడ్, నలతోటి పున్నారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే బంగారు బాపట్ల

కోన రమాదేవి

బాపట్ల: ఎస్సార్ సీపీతోనే బంగారు బాపట్లగా తీర్చిదిద్దుకుందామని స్థానిక ఎమ్మెల్యే కోన రఘుపతి సతీమణి రమాదేవి పేర్కొన్నారు. పట్టణంలోని ఉప్పరపాలెం, టీచర్స్ కాలనీలో శనివారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వైఎస్సార్ సీపీకి ఓటు వేస్తే.. బంగారు భవిష్యత్‌ను అందించటంతో సమానమని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, జోగి రాజా, గేరా మణిభూషన్ పాల్గొన్నారు.

ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం..



కర్లపాలెం: ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందామని ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ పిలుపునిచ్చారు. శనివారం సమ్మెటవారిపాలెం పంచాయతీ పరిధిలోని పేరలి కొత్తపాలెం, శీలంవారిపాలెం గ్రామాల్లో ఆయన స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వమే మళ్లీ రావాలని వివరించారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా అభివృద్ధికి ఎమ్మెల్యేగా కోన రఘుపతిని, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోన వెంకట్ కోరారు. జేసీఎస్ కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

నిజాయితీకి బ్రాండ్ అంబాసిడర్ సీఎం జగన్



ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్, ఎంపీ మోపిదేవి

- ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు
- వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్‌తో కలిసి ఎన్నికల ప్రచారం

చెరుకుపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయాల్లో నిజాయితీకి, నమ్మకానికి బ్రాండ్ అంబాసిడర్ అని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు పేర్కొన్నారు. మండలంలోని తూర్పు పాలెం, ఆరేపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో రేపల్లె వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్‌తో కలసి శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఎంపీ మోపిదేవి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన సీఎం జగనన్నపై చెప్పాడంటే... చేస్తాడంతే అనే నమ్మకం రాష్ట్ర ప్రజల్లో కలిగిందన్నారు. అదే నమ్మకం ప్రజల్లో చిరస్థాయిగా ఉండే విధంగా ప్రస్తుత ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు పొందుపరిచారని చెప్పారు. గత మూడు రోజులుగా పింఛనుదారులు పడుతున్న అవస్థలకు చంద్రబాబు నాయుడే కారణమని విమర్శించారు. వృద్ధులు తీవ్ర ఎండల కారణంగా సొమ్మసిల్లి పడిపోతున్నారని ఈ పాపం చంద్రబాబుకు ఊరికే పోదని మండిపడ్డారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెడు ఓట్లు వేసి బాపట్ల పార్లమెంటు అభ్యర్థిగా నందిగాం సురేష్‌ను, రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరి గణేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం డాక్టర్ గణేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్లు దండుకునేందుకు ప్రతిపక్ష పార్టీల మాటలు విని మోసపోవద్దని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజలు అండగా నిలిచి వైఎస్సార్ సీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాను ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని, కావున ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి, నియోజక అభ్యర్థిగా తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, మోపిదేవి రాజీవ్, పార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండలరెడ్డి, స్థానిక సర్పంచ్‌లు తూము రమాదేవి, మొగలిపువ్వు కోటేశ్వరరావు, చెన్ను కోటేశ్వరరావు, తూము కోటేశ్వరరావు, పూషడపు శివసుబ్రహ్మణ్యం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన చారిత్రాత్మకం

పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ



సంతరావూరు గ్రామం రోడ్‌షోలో యడం బాలాజీ అభివాదం

చినగంజాం: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. శనివారం ఆయన మండలంలోని చింతగుంపల, గొనసపూడి, సంతరావూరు గ్రామాల్లో మండల కన్వీనర్ మున్నం వెంకట నాగేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ కాటుకూరి బాబురావు, కరణం రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా చింతగుంపల గ్రామంలో ఘనస్వాగతం లభించింది. యువకులు బైక్ ర్యాలీతో ఆహ్వానం పలికారు. డప్పు వాయిద్యాలతో ప్రచార రథంపై ముందుకు సాగింది. పొలం పనుల్లో ఉన్న కూలీలు అభివాదం చేయడంతో.. వారి వద్దకు వెళ్లిన బాలాజీ.. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని అభ్యర్థించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతుల కల్పన, ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టి పిల్లల భవిష్యత్తుకు సీఎం జగన్ బంగారు బాట వేశారన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు.

స్థానిక సమస్యలు పరిష్కారం..

స్థానికంగా గ్రామాల్లో నెలకొన్న నీటి ఎద్దడి, సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, కడవ కుదురు నుంచి మద్దిరాల వరకు రోడ్డు నిర్మాణం, చింతగుంపల ఆర్టీసీ బస్సు ఏర్పాటు తదితర అంశాలను అధికారంలోకి రాగానే పూర్తి చేస్తానని యడం బాలాజీ హామీ ఇచ్చారు. గొనసపూడి, సంతరావూరు గ్రామాల్లో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. సంతరావూరు చర్చిలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, ఎంపీటీసీ గోవింద్, సుబ్బారావు చౌదరి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ప్రకాష్, పద్మప్రియ సుబ్బారెడ్డి, ఇస్సాక్, డాలు నాగయ్య, గేరా నాగయ్య, వైస్ సర్పంచ్ శ్యాంబాబు, శ్రీను, మధు, వెంకటరావు, సింగయ్య, బుల్లిబాబు, శ్రీనివాసరెడ్డి , రామకృష్ణారెడ్డి, కేవీ రెడ్డి, కేవీ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో టీడీపీ నాయకుల చేరిక



పార్టీలో చేరిన వారితో ఎంపీ మోపిదేవి

రేపల్లె రూరల్: మండలంలోని పెనుమూడి గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు శనివారం వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ మరింత బలపడేలా కృషి చేయాలని సూచించారు. పెనుమూడి గ్రామంలోని టీడీపీ నాయకులు తిరుమలశెట్టి కోటేశ్వరరావు, కన్నా కోటేశ్వరరావు, కొక్కిలిగడ్డ నరసింహారావు, తమ్మా పెదపాములు, తమ్మా చిన్న పాములు గ్రామ సర్పంచ్ దారం విజయ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

సీఎం జగన్‌కు అండగా నడవాలి

వైఎస్సార్ సీపీ బాపట్ల అభ్యర్థి కోన రఘుపతి



బేతపూడి గ్రామంలో ఎమ్మెల్యే కోన రఘుపతి అభివాదం

బాపట్ల: వైఎస్సార్ సీపీ బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి శనివారం రాత్రి బేతపూడి గ్రామంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. పూలవర్షంతో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ బేతపూడి, స్టువర్టుపురం, వెదుళ్ళపల్లి గ్రామస్తులు చూపుతున్న అభిమానం ఎప్పటికి మరిచిపోనన్నారు. సాధారణ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తుకు తలమానికగా మారబోతున్నాయని చెప్పారు. భావితరాలకు ఆశలు నెరవేరాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండదండలుగా ఉండాలని కోరారు. ప్రతి ఇంటా సంక్షేమ పథకాల వెల్లువ ప్రవహించిందని చెప్పారు. పరిపాలన బాగుందంటేనే ఓటు వేయాలంటూ చెప్పిన ఏకైక నాయకుడు మన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, గవిని కృష్ణమూర్తి, కటికల యోహోషువా, కూనపురెడ్డి అవినాష్‌నాయుడు, షేక్. సయ్యద్ పీర్ పాల్గొన్నారు.

మణిపాల్ హాస్పిటల్‌లో ముగిసిన వర్క్‌షాప్



లబ్బీపేట(విజయవాడతూర్పు): మణిపాల్ హాస్పిటల్స్, అసోసియేషన్ ఆఫ్ వరల్డ్–రెనోన్డ్ సర్జన్స్ కన్సార్టియం భాగస్వామ్యంతో విజయవాడలోని హోటల్ తాజ్ వివంతాలో రెండు రోజుల వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. హెర్నియాకు సంబంధించి వైద్య రంగంలో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనే ఆసక్తి ఉన్న వైద్య నిపుణులు, పలువురు ఔత్సాహికులు ఈ వర్క్ షాప్‌కు హాజరయ్యారు. మణిపాల్ హాస్పిటల్స్‌లోని రోబోటిక్ సర్జన్ డాక్టర్ జె.సురేంద్ర మాట్లాడుతూ.. రెండు రోజుల పాటు జరిగిన ఈ వర్క్ షాప్ విజయవంతమైందని, దేశ నలుమూల నుంచి 200 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారన్నారు. 18 లైవ్ ఆపరేషన్లు(ఓపెన్, లాపరోస్కోపిక్, రోబోటిక్) జరిగాయని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్స్ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ కె.సుధాకర్ ఈ వర్క్ షాప్ ప్రాముఖ్యతను వివరించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సహకారంతో ఈ వర్క్‌షాప్ నిర్వహించారు.

పేదల ప్రగతికి ప్రతిరూపం సీఎం జగన్

- చీరాల నియోజకవర్గ అభివృద్ధే మా ధ్యేయం
- ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి వెంకటేష్



ఎన్నికల ప్రచారంలో అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్

చీరాల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించి, వారి ప్రగతికి ప్రతిరూపంగా నిలిచారని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీలోని 13, 14, 15 వార్డుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, 14 వార్డులో కౌన్సిలర్ చుక్కా నాగలక్ష్మి, 15వ వార్డు కౌన్సిలర్ దాసరి శారద ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. పార్టీలకతీతంగా ఐదేళ్లు పథకాలు అమలు చేసి, సుపరిపాలన అందించారన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేసి సీఎం వైఎస్ జగన్‌కు బహుమతిగా ఇవ్వాలన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, బాపట్ల ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అంతకు ముందు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర వార్డులోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ లలిత, కౌన్సిలర్ గోలి స్వాతి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ కష్టాలే

ఎన్నికల ప్రచారంలో అద్దంకి అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి



గ్రామంలో మహిళలతో మాట్లాడుతున్న పానెం చిన హనిమిరెడ్డి

జే.పంగులూరు: టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మి ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని అద్దంకి వైఎస్సార్ సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. పంగులూరు గ్రామంలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బీసీ కాలనీలో పోతులూరి వీరబ్రహ్మేంద్రసామి వారి దేవస్థానంలో, బస్టాండ్ సెంటరులోని వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పంగులూరు గ్రామంలో నాయకులు హనిమిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. డీజే వాయిద్యాలతో ఊరేగించారు. చిన హనిమిరెడ్డి మాటాడుతూ టీడీపీ నేతల కల్లబొల్లి మాటలు నమ్మొద్దని.. ప్రస్తుత సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీకి ఓటు వేస్తే జగనన్న తెచ్చిన పథకాలన్ని దూరం అవుతాయని తెలిపారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి..

తనపై టీడీపీ నాయకులు, ఎల్లో మీడియా చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని పానెం చిన హనిమిరెడ్డి హితవు పలికారు. వైఎస్సార్ సీపీకి వస్తున్న ఆదరణ చూసి, ఓర్వలేక ఆ పార్టీ నాయకులు బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. వారిని ప్రజలు కూడా నమ్మడం లేదన్నారు. గత ఎన్నికల్లోనే కోలుకోలేని గుణపాఠం చెప్పినా వారిలో మార్పు రాలేదన్నారు. ఈ ఎన్నికల్లో కొట్టే దెబ్బకు టీడీపీ నాయకులు అడ్రస్ లేకుండా పోతారన్నారు.

బాబు వల్లే వృద్ధులకు కష్టాలు..

ఇంటి వద్దే పింఛన్లు అందించే వలంటీర్లపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో.. వృద్ధులు సచివాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ పాపం ముమ్మాటికీ చంద్రబాబుదేని స్పష్టం చేశారు. ఈఎన్నికల్లో వృద్ధుల సత్తా ఎంటో చూపించాలన్నారు. తనను అద్దంకి ఎమ్మెల్యేగా గెలిపిస్తే గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. కష్టం విలువ తెలిసిన వాడినేనని, మాటకు కట్టుబడి ఉంటానన్నారు. ప్రతి గ్రామంలో వారు తనపై మంచి ఆదరణ కనబరుస్తున్నారన్నారు. ఈ నాలుగు నెల్లో 350 నుంచి 400 వరకు ఉద్యోగాలు ఇప్పించినట్లు తెలిపారు. పంగులూరు గ్రామానికి కేంద్రియ విశ్వవిద్యాలయం తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా నందిగం సురేష్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రాము, ఎంపీపీ నాగమ్మ, జెడ్పీటీసీ ప్రమీళ, సర్పంచ్ వెంకటరత్నం, ఎంపీటీసీ రాములు, మండల కన్వీనర్ హనుమంతురావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోటిరెడ్డి, రవిబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుజ్జి, బీసీ సెల్ అధ్యక్షుడు భాస్కర్‌రాజు, పంగులూరు గ్రామ నాయకులు శ్రీను, వెంకటసుబ్బారావు, ఆంజనేయులు, శ్రీను, తిరపతయ్య, షేక్ కాలేషా, శ్రీనివాసరావు, గోపినాథ్, రాంబాబు, ఖాశీఖాన్, కొణతం భాస్కర్, పోలయ్య, శరత్, రాఘవులు, వినయ్, గజేంద్ర, రాకడరాజు, నాగేశ్వరావు, సాల్మన్ పాల్గొన్నారు.

జాతీయ ఫుట్‌బాల్ జట్టుకు చీరాల కుర్రాడు ఎంపిక



జోయల్

చీరాల రూరల్: జాతీయ స్థాయి ఫుట్ బాల్ జట్టుకు చీరాల క్రీడాకారుడు ఎం.జోయల్ ఎంపికయ్యాడు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత నెల 27 నుంచి 30 వరకు గుంటూరులో అండర్–20 ఫుట్‌బాల్ ఎంపికలు నిర్వహించారు. చీరాల జయంతి పేటకు చెందిన ఫుట్ బాల్ క్రీడాకారుడు ఎం.జోయల్ బాపట్ల జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ తరపున పాల్గొన్నాడు. తన తోడ్పాటునందించిన ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి. విజయకుమార్, రీజనల్ కో–ఆర్డినేటర్ నూతలపాటి దేవదాసు, బొనిగల ప్రేమయ్య, ప్రసన్న, నరేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 4 నుంచి 9వ తేదీ వరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగే జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో జోయల్ పాల్గొంటున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

కత్తి పద్మారావుతో ఆత్మీయంగా..



బాపట్ల ఎంపీ నందిగం సురేష్ శనివారం రాష్ట్ర దళిత మహా సభ వ్యవస్థాపకుడు డాక్టర్.కత్తి పద్మారావును ఎంపీ నందిగం సురేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. పొన్నూరులోని కత్తి పద్మారావు నివాసంలో ఆత్మీయ పలకరింపుల అనంతరం కాసేపు ముచ్చటించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గేరా సంజీవ్ ఉన్నారు.
- పొన్నూరు

బాబు మేనిఫెస్టోకు రూ.12 లక్షల కోట్లు కావాలి



కొరిటిపాడు (గుంటూరు): మోసపూరిత హామీలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన చంద్రబాబు అండ్ కో ప్రకటించిన మేనిఫెస్టో అమలు చేయాలంటే కనీసంలో కనీసం రూ.12 లక్షల కోట్లు అవసరమని గిరిజన ప్రజా సమాఖ్య (జీపీఎస్) జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు వడిత్యా శంకర్ నాయక్ తెలిపారు. ఈ మేరకు ఆర్థిక నిపుణులు అంచనా వేశారని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత ఏపీ బడ్జెట్ సుమారు రూ.3 లక్షల కోట్లకు మించి లేదని, మిగిలిన రూ.9 లక్షల కోట్లు ఎలా భర్తీ చేస్తారని ప్రశ్నించారు. ఇచ్చిన మాటను తుంగలో తొక్కడం చంద్రబాబు నైజమని తెలిపారు. విశ్వసనీయతకు మారుపేరైన సీఎం జగన్‌ను గిరిజనులు మళ్లీ గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

అచంచల అభిమానం

- క్రోసూరులో సీఎం జగన్ సభ సూపర్ సక్సెస్.. • వైఎస్సార్ సీపీ కార్యకర్తల్లో ఫుల్ జోష్.. • టీడీపీ నేతల గుండెల్లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు • భానుడే చిన్నబోయేలా తరలొచ్చిన అభిమానులు

అచ్చంపేట: అసలే భగభగ మండే ఎండ.. ఆపై ఉక్కపోత.. నెత్తి మాడుతున్నా టవళ్లు, కర్చీఫ్‌లు కప్పుకుని.. రెండు గంటల ముందు నుంచి 50 వేల మందికిపైగా స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు నడి రోడ్డుపై.. హెలికాప్టర్‌లో వచ్చే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోసం ఆకాశం వైపు చూస్తూ ఎదురు చూసిన క్షణాలు అభిమానానికి అద్దంపట్టాయి. ఈ స్థాయి ఆరాధన, అభిమానం డబ్బులిస్తేనో.. మందు పోయిస్తేనో.. తిండి పెట్టిస్తేనో.. వచ్చేది కాదు. గత ఐదేళ్ల పాలనలో ఇచ్చిన మాటకు కట్టుబడి.. ఎంత కష్టమొచ్చినా, నష్టమొచ్చిన సంక్షేమ ఫలాలు అందించిన సీఎం వైఎస్ జగన్ ధైర్యానికి దన్నుగా నిలిచిన అభిమానం ఇది. జన నేతను తనివితీరా చుసేందుకు అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు ఏ స్థాయిలో తపన పడ్డారో శుక్రవారం క్రోసూరులో జరిగిన సభను చూస్తేనే అర్థమవుతోంది.



క్రోసూరు సభలో మాట్లాడుతున్న సీఎం జగన్, పక్కన ఎమ్మెల్యే శంకరరావు దంపతులు



సభకు హాజరైన ప్రజలు

బాబు హామీలను ఎండగట్టారు

చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల మేనిఫెస్టోలో 600 హామీలు ఇచ్చి అందలమెక్కి, అనంతరం వాటిని విస్మరించిన వైనాన్ని సీఎం జగన్ ప్రజల సాక్షిగా ఎండగట్టారు. చంద్రబాబు ఒక్క హామీనైనా నెరవేర్చాడా.. లేదు అని అర్థం వచ్చేలా ఇలా.. ఇలా.. ఇలా అంటూ చేతులు ఊపుతూ ప్రజల చేత చెప్పించిన తీరు ఆకర్షణీయం. పంట, డ్వాక్రా రుణ మాఫీ, ఇంటికో ఉద్యోగం వంటి హామీలను తుంగలో తొక్కి.. ఇప్పుడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ మళ్లీ మోసం చేయడానికి వచ్చే బాబు మాటలు నమ్మొద్దంటూ జగన్ చేసిన హెచ్చరికలు ప్రజలను ఆలోచనలో పడేశాయి.

ఆకట్టుకున్న సీఎం జగన్ ఉపన్యాసం

క్రోసూరు సభలో మండుటెండలో సీఎం వైఎస్ జగన్ ప్రసంగం అర గంటకు పైగా సాగింది. గత 59 నెలల కాలంలో తను ఏం చేశారో ఆయన సూటిగా, సుత్తి లేకుండా వివరించారు. అవన్నీ వాస్తవాలా.. కాదా.. అని ప్రజలనే అడిగారు. కరోనా కష్ట కాలంలోనూ ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా అందజేశానా.. లేదా.. అనీ అడిగారు. తాను చెప్పినవన్నీ వాస్తవాలు అనుకుంటే అందరూ చేతులెత్తి అంగీకారం చెప్పాలని కోరడంతో ప్రజలకు జగన్‌పై ఉన్న విశ్వాసం మరింత పెరిగింది. ఇప్పుడొచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని రానున్న కాలంలో మరింత మెరుగ్గా కొనసాగిస్తానని స్పష్టం చేయడంలో విశ్వసనీయత కనిపించింది.



నంబూరు శంకరరావును ఆశీర్వదించి, గెలిపించాలని ప్రజలను కోరుతున్న సీఎం

ఎమ్మెల్యే శంకరరావుపై ప్రశంసలు

స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చాలా మంచివాడని, మనసున్నవాడని సీఎం జగన్ చెప్పగానే హాజరైన అసంఖ్యాక జనం కేరింతలు కొట్టారు. శివ పార్వతుల్లాంటి శంకరరావు, వసంతకుమారి దంపతులను మళ్లీ ఆశీర్వదించాలని కోరడంతో పొంగిపోయారు. రెండు బటన్స్ ఫ్యాను గుర్తుపై నొక్కి.. ఎమ్మెల్యేగా శంకరరావును, ఎంపీగా అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని ఫ్యాను గుర్తును చూపిస్తూ.. సీఎం జగన్ అభ్యర్థించారు.

కూటమి గుండెల్లో రైళ్లు..

క్రోసూరు సభకు 50 వేలకు పైగా స్వచ్ఛందగా తరలివచ్చిన జన ప్రవాహం చూసి టీడీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. సరిగ్గా 15 రోజుల క్రితం ఇదే ప్రదేశంలో చంద్రబాబు సభ జరిగింది. రెండు నెలల క్రితం లోకేష్ సభా జరిగింది. ఆ రెండు సభలకు కలిపినా ఇందులో సగం కూడా జనం హాజరు కాలేదని ఆ పార్టీ నేతలే ఒప్పుకుంటున్నారు. తమ అనుభవంలో ఈ స్థాయిలో క్రోసూరులో ఇంత వరకు ఏ సభ జరగలేదని 60ఏళ్లకు పైబడిన వారు చెప్పుకోవడం విశేషం.



సీఎం జగన్ ప్రసంగానికి స్పందిస్తున్న ప్రజలు

మొదటి ఓటు మనదే..



సత్తెనపల్లి: నరసరావుపేట పార్లమెంట్, సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎంలపై మొదటి పేర్లు వైఎస్సార్ సీపీ అభ్యర్థులకే రావడంతో ఫ్యాను గుర్తు మొదటి స్థానం దక్కించుకుంది. నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, సత్తెనపల్లి అసెంబ్లీ అభ్యర్థి అంబటి రాంబాబు పేర్లు ఈవీఎంలపై మొదటి స్థానంలో ఉన్నాయి.

7న పోలీసుల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

నరసరావుపేట: ఈ నెల 6న పోలీస్ శాఖ సిబ్బందికి ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను 7వ తేదీకి మార్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6న సీఎం వైఎస్ జగన్ మాచర్ల పర్యటన ఉందని, జిల్లా పోలీసు యంత్రాంగం శాంతిభద్రతల పర్యవేక్షణ విధులు నిర్వహించాల్సి ఉన్నందున తేదీ మార్పు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో నిర్దేశించిన విధంగా 5న పీవోలు, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్లు, ఓపీవోలు, 6న అత్యవసర సేవల్లో పనిచేసే 33 శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, డ్రైవర్లు, క్లీనర్లు, వీడియో గ్రాఫర్లు, పల్నాడు జిల్లాలో పని చేస్తూ ఇతర జిల్లాలో ఓటర్లుగా నమోదైన వారికి యథావిధిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉంటుందని, ఒక్క పోలీస్ సిబ్బందికి మాత్రమే తేదీ మార్పు జరిగినట్లు తెలిపారు. ఈ మార్పును గమనించి పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచారంలో వీఆర్ఏ



కొల్లూరు : మండలంలోని చినపులివర్రులో శనివారం టీడీపీ ఎన్నికల ప్రచారంలో ఆ గ్రామ వీఆర్ఏ మోపిదేవి శ్రీనివాసరావు పాల్గొని, ఎన్నికల ప్రవర్తన నియామావళి ఉల్లంఘనకు పాల్పడ్డారు. దీనిపై వైఎస్సార్ సీపీ శ్రేణుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. టీడీపీ ఎన్నికల ప్రాచారంలో పాల్గొన్న వీఆర్ఏపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ విషయం తమ దృష్టికి రాలేదని, విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేసి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పుల్లారావు సమాధానం ఇచ్చారు.

● ఏమన్నో.. వార్ వన్ సైడేనా..!



ఎన్నికల ప్రచారంలో భాగంగా నరసరావుపేట పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థి డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్ ముప్పాళ్ళలోని ప్రధాన కూడలిలోని ఏటీఎం వద్ద కాసేపు ఆగారు. గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించారు. జగనన్న ఐదేళ్ల పాలన ఎలా ఉందంటూ కాసేపు ముచ్చటించారు. వారితో కలిసి అక్కడే టీ తాగుతూ మమేకమయ్యారు. అన్ని వర్గాలకు మేలు జరిగేలా పాలన ఉందని, మంచి చేసిన వైఎస్సార్ సీపీకే తమ ఓటు అని స్థానికులు అనటంతో.. అయితే వార్ వన్ సైడే అన్న మాట అంటూ అనిల్ నవ్వులు చిందించారు. వైఎస్ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.
-ముప్పాళ్ళ

దళితుల ఆత్మ గౌరవం వైఎస్ జగన్

- ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, మంత్రి విడదల రజిని
- వైఎస్సార్ సీపీకి మద్దతు ప్రకటించిన నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న విప్ అప్పిరెడ్డి, మంత్రి రజని తదితరులు

పట్నంబజారు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అందించారని శాసన మండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా, చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ఓటమే ధ్యేయంగా యావత్తు మాదిగ జాతిని సిద్ధం చేసేందుకు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు రూపొందించిన కర పత్రాలను శ్యామలా నగర్‌లోని మంత్రి రజిని నివాసంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ లేళ్ల అప్పిరెడ్డి, మంత్రి విడదల రజిని మాట్లాడారు.
మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితే తప్ప రాష్ట్రంలో సామాజిక న్యాయం కొనసాగదని మాదిగలు, మాదిగ ఉప కులాలే కాకుండా అన్ని అణగారిన వర్గాలు ఒక నిశ్చిత అభిప్రాయానికి వచ్చినట్లు తెలిపారు. ప్రతి దళిత వాడకు ఎకరం చొప్పున శ్మశాన వాటికకు భుమి కేటాయించి దళితుల ఆత్మాభిమానం కాపాడిన నేత సీఎం వైఎస్ జగన్ అని చెప్పారు.
పరిశపోగు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ పుట్టుకకే కీలకమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు పరిధిలో ఉన్న ఈ అంశంపై చంద్రబాబు అబద్ధపు ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. తాను ముఖ్యమంత్రి అయితే వర్గీకరణ చేసి జిల్లాల వారీగా మాదిగలకు న్యాయం చేస్తానని చంద్రబాబు చెప్పడం మాదిగలను మరోసారి మోసం చేయడం కిందకే వస్తుందన్నారు. అనేక అక్రమ కేసులతో మాదిగ జాతిని చంద్రబాబు సర్వనాశనం చేస్తే.. ఆ కేసులను జగన్ సీఎం అయ్యాకే ప్రత్యేక జీవో ద్వారా ఎత్తేసిన వాస్తవం కూడా అందరికీ తెలిసిందేనన్నారు.
కార్యక్రమంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుంకర నాని, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆకాశ్, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిశపోగు భరత్, రాష్ట్ర కార్యదర్శి గురవయ్య, జిల్లా యువసేన అధ్యక్షుడు ధూపాటి అనిల్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ గుంటూరు నగర అధ్యక్షుడు దర్శనపు బాబు, పశ్చిమ అధ్యక్షుడు పల్లెపోగు దేవా పాల్గొన్నారు.

వైఎస్ జగన్ హయాంలో ముస్లింల అభివృద్ధి



నగరంపాలెం: ముస్లింల అభ్యున్నతికి నిరంతరం శ్రమించే వైఎస్సార్ సీపీకే ఓటు వేయాలని ఆ పార్టీ వైద్యుల విభాగం అధ్యక్షుడు డాక్టర్ వై.షేక్ పిలుపునిచ్చారు. కృష్ణా నగర్‌లోని గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్య కార్యాలయంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ముస్లిం సోదరులు 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ 4 శాతం రిజర్వేషన్ అమలు చేసి ముస్లింల అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్ ముస్లింలకు చట్ట సభల్లో, నామినేటెడ్ పోస్టుల్లో సముచిత స్థానం కల్పించారన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి విడదల రజిని, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యను ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సయ్యాద్ ఆదాం సాహెబ్, ముతవల్లీ అసోసియేషన్ కార్యదర్శి మీరా అబ్దుల్లా రహీమ్, నాయకులు షేక్.మహ్మద్ షరీఫ్, షేక్.అబ్దుల్ రహీమున్, షేక్.రహీముద్దీన్, షేక్.నూరుద్దీన్ మాట్లాడారు.

రండి ఓటు వేద్దాం..

- ఓటింగ్ శాతం పెంచేందుకు రోడ్ సేఫ్టీ స్వచ్ఛంద సంస్థ ముందుకు..
- గోడపత్రికలు, ప్రచార వాహనం ప్రారంభించిన జిల్లా కలెక్టర్



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, సంస్థ సభ్యులు

నరసరావుపేట: ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి.. ఓటు వేసే విధంగా ఓటర్ స్లీప్‌ల పంపిణీ చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. ఐదేళ్లకు ఒక్కసారి వచ్చే అవకాశాన్ని వదిలేయకుండా ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో రోడ్ సేఫ్టీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'రండి ఓటు వేద్దాం.. ఓటింగ్ శాతం పెంచుదాం' అనే నినాదంతో గోడ పత్రిక ఆవిష్కరించారు. అనంతరం ఆడియోతో కూడిన ప్రచార రథాన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు ఆర్కే. దుర్గా పద్మజ ఆధ్వర్యంలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఈ ప్రచార కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా మద్యం, డబ్బు, బహుమతులు తీసుకోకుండా స్వచ్ఛందంగా ఓటు వేద్దామని ప్రచారం చేయడం మంచి పరిణామమని ప్రశంసించారు. ఆర్కే దుర్గ పద్మజ మాట్లాడుతూ అర్బన్ ప్రాంతాల ఓటర్లు ఓటు వేసే విషయంలో అశ్రద్ధ చూపుతున్నారని, వారికి కరపత్రాలు పంపిణీ చేసి, ఓటు వేసేందుకు చైతన్య పరుస్తామన్నారు. ట్రైనీ కలెక్టర్ కేఆర్ కల్పశ్రీ, రెవెన్యూ అధికారి కె.వినాయకం, స్వచ్ఛంద సంస్థ సభ్యుడు బంగారయ్య పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే మాదిగల మద్దతు



చిలకలూరిపేట: బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే వైఎస్సార్ సీపీకే మాదిగల మద్దతు ఉంటుందని మాదిగ మహా సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కొరిటిపాటి ప్రేమ్ కుమార్ స్పష్టం చేశారు. గోవిందపురం గ్రామంలోని మాదిగ పల్లెలో శనివారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావటి శివనాగ మనోహర్ నాయుడుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మాదిగలకు జరిగిన మేలును, అందిన పదవులను వివరించారు. టీడీపీ అధికారంలోకి వస్తే మాదిగలకు భవిష్యత్తు ఉండదని ఆందోళన వ్యక్తంచేశారు. నాయకులు చెంచయ్య, సాల్మన్, ఎలీషా, నాగరాజు, చిన వీరయ్య పాల్గొన్నారు.

అంబటి మురళీకృష్ణకు భారీ మెజార్టీ ఇద్దాం



పొన్నూరు: వైఎస్సార్ సీపీ పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు ప్రజలను కోరారు. శనివారం పట్టణంలోని 4, 5, 25, 27, 28 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, పార్టీ పట్టణాధ్యక్షుడు మహమూద్, అంజుమన్ అధ్యక్షుడు షేక్.మామ, నాయకులు రంగారావు, నాజర్, నాగరాజు, షర్మిల, మునీర్, సుషోబిత, షేక్.గఫార్, జానీబాషా, కరీం, ఖాదర్ పాల్గొన్నారు.



గుంటూరు ఈస్ట్‌లో టెలికం నగర్‌లో ఓటు వేసిన వృద్ధురాలు



గుంటూరు వెస్ట్ తోకలవారిపాలెంలో ఓటు వేసిన వృద్ధుడు

ఓటు వేశాం.. వేలెత్తి చాటాం

గుంటూరు జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఇంటి వద్దే ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న వారి ఇళ్లకు శనివారం ప్రత్యేక అధికారుల బృందం వెళ్లింది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా దివ్యాంగులు, 85 ఏళ్లు నిండిన ఓటర్లకు ఓటు హక్కు కల్పించారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ పత్రాలను బ్యాలెట్ బాక్సుల్లో వేయించి, వారి చూపుడు వేలికి సిరా రాశారు. పోలీసు బందోబస్తు మధ్య బాక్సులను రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి తరలించారు. - ప్రత్తిపాడు



కాకుమానులో ఓటు వేసి, సిరా చూపుతున్న వృద్ధుడు



గుంటూరు రూరల్‌లో బ్యాలెట్ బాక్సులో ఓటు వేస్తున్న వృద్ధురాలు

ఎస్టీలు బాబు మేనిఫెస్టో నమ్మరు



- వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ నాయక్

రెంటచింతల: టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోను గిరిజనులు నమ్మే పరిస్థితుల్లో లేరని వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంత్ నాయక్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఆంజనేయస్వామి మాణ్యం కాలనీలో ఆయన గిరిజన నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాచర్ల ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని, నరసరావుపేట ఎంపీగా పి.అనిల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత చంద్రబాబు మంత్రి మండలిలో గిరిజనులకు అవకాశం కల్పించలేదని, ప్రత్యేక ఎస్టీ కమిషన్ హామీ తప్పారని, ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్, ట్రైకార్, జీసీసీ పాలక మండళ్లను నియమించకుండా గిరిజనుల అభివృద్ధి పట్ల చూపిన నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, తన మంత్రి మండలిలో పాముల పుష్ప శ్రీవాణి, పీడిక రాజన్న దొరకు ఉప ముఖ్యమంత్రులుగా అవకాశం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌ను కొనియాడారు. మే 13న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, జగనన్నను మళ్లీ సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రవి నాయక్, గిరిజన నాయకులు ఆర్. మాధ్య నాయక్, కె.శ్రీనునాయక్, ఎస్.రంగానాయక్, ఎం.బాలాజీ నాయక్, ఎస్.కేలానాయక్, ఎం.అంజనీకుమార్ నాయక్, వి.నర్సింహానాయక్, ఆర్.పీక్లా నాయక్, కె.బాలునాయక్, ఆర్.అంజినాయక్, వి.బాను నాయక్ తదితరులున్నారు.

సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్ బాబు యువశక్తి మద్దతు

పోస్టర్లు ఆవిష్కరించిన అభ్యర్థులు అనిల్, గోపిరెడ్డి



నరసరావుపేట: వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ యాదవ్, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు పల్నాడు జిల్లా, టౌన్ వైడు సూపర్‌స్టార్ కృష్ణ, మహేష్‌బాబు యువశక్తి మద్దతు తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ కన్వీనర్ ఎండీ ఫరూక్ బాబు తయారు చేసిన పోస్టర్లను శనివారం పార్టీ కార్యాలయంలో అభ్యర్థులిద్దరూ ఆవిష్కరించారు. అనిల్, గోపిరెడ్డి విజయానికి కృషిచేయాలని ఫరూక్ బాబు అభిమానులకు పిలుపునిచ్చారు. కామిరెడ్డి నరిసిరెడ్డి పాల్గొన్నారు.